Visit us @ http://epaper.suryaa.com

సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

బుధవారం, 24

జూలై 2024, పేజీలు : 05

విలేకరులు కావలెను.

17 సంవత్సరాలుగా పాఠకుల మన్ననలు పొందుతున్న సూర్య దిన పత్రికలో పని చేయుటకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల వారీగా నిజాయితీ, నిబద్ధత కలిగిన విలేకరులు కావలెను.

సంప్రదించండి....


72070 10600

98491 10524

www.suryaakmrnzb@gmail.com

# గృహ హింస కేసు నమోదు

ఎల్లారెడ్డి, జూలై 23, సూర్య మేజర్ న్యూస్ .



ఎల్లారెడ్డి మండలం లోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన గరిగె శ్రీకాంత్ కు బ్రాహ్మణపల్లి కి చెందిన కృష్ణవేణి తో 3 నెలల క్రితం వివాహం జరిగింది. పెళ్ళైనప్పటి నుండి కృష్ణవేణి నీ పెళ్లి సమయంలో వర కట్నం ఇచ్చినప్పటికీ మరల అదనపు కట్నం తేవాలని ప్రతిరోజు ఇంట్లో గొడవ పడుతూ, తిడుతూ కొడుతూ వేధిస్తున్నాడని, కృష్ణవేణి యొక్క అత్త మామలైన గోపాల్ ,మైసవ్వలు ఇద్దరు కూడా కృష్ణవేణి నీ ఆమె భర్తతో కలిసి అదనపు కట్నం తెమ్మని ముగ్గురు వేధిస్తున్నారు అని, ఈ విషయమై పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడిన గాని, పోలీస్ స్టేషన్ లో కౌన్సెలింగ్ ఇచ్చిన అతనిలో మార్పు రాకపోవడం తో ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో కృష్ణవేణి ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపినారు.

# నేడు కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సమావేశం.

కామారెడ్డి, సూర్య మెజర్ న్యూస్, జూలై 23

కామారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం రోజు జిల్లా ఎమ్మార్పీఎస్ కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని కామారెడ్డి ఎమ్మార్పీఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు సత్తి గారి లక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ., బుధవారం రోజున జరగబోయే ఎంఆర్పిఎస్ సమావేశంలో రాష్ట్ర నాయకులు బట్ట వెంకట్ రాములు యాదయ్య, రమేష్ రాజనర్సు, లావణ్య ఇతర ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొననున్నట్లు, ఈ సమావేశానికి ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.



# ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు మధ్య ప్రోటోకాల్ రగడ.....





కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, జూలై 23

ఒకరేమో కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ నాయకుడు. మరొకరేమో రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ నాయకుడు. ఒకరిది రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా నిధులు ఇవ్వాలని అడగలేని పరిస్థితి. మరొకరిది ఖచ్చితంగా నిధులు ఇవ్వాల్సిందే అని కొట్లాడలేని నిస్సహాయత.. ఫలితంగా నియోజకవర్గ ప్రజలు ఎవరిని అడగలేని దీన స్థితిలో ఉండిపోతున్నారు. ఫలితంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ నియోజకవర్గం ఎక్కడో కాదు. ఇద్దరు సీఎం అభ్యర్థులు పోటీ చేసి ఓడిపోయిన కామారెడ్డి నియోజకవర్గంలో నిధుల విడుదల విషయం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోంది.

## 8 నెలలైనా నిధులు లేవు.

గత సంవత్సరం డిసెంబర్ 7న రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ప్రభుత్వం ఏర్పాటైన కొద్ది రోజుల్లోనే ఎన్నికల హడావుడి కొనసాగింది. ఎన్నికల తర్వాత కూడా కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి పై నాయకులు మాట్లాడే పరిస్థితి కనిపించకపోవడం ప్రజలను అసహనానికి గురి చేస్తోంది. ఇప్పటికే గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనుల పై సమీక్ష చేపట్టిన పాపాన పోలేదన్న ఆరోపణలున్నాయి. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నియోజకవర్గానికి ప్రత్యేకంగా వచ్చిన నిధులు కూడా ఏమి లేవన్న విమర్శలు వస్తున్నాయి. 8 నెలలు కావస్తున్నా నిధుల మంజూరు విషయంలో నాయకులు చొరవ చూపడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికి ఫలానా పనికి నిధులు కావాలని అడిగిన సందర్భాలు లేవన్న చర్చ సాగుతోంది. ఇలా నిధులు మంజూరు చేసుకోలేకపోతే ఏలా అభివృద్ధి సాధ్యమని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## ఎన్నికలకు ముందు నిధుల వరద.

కామారెడ్డి నియోజకవర్గం నుంచి మాజీ సీఎం కేసీఆర్ పోటీ నేపథ్యంలో, నాటి ప్రభుత్వం నియోజకవర్గానికి నిధుల వరద పారించింది. కోట్లాది రూపాయలు మంజూరు చేసింది. వచ్చిన నిధులను వివిధ పనులకు కేటాయించారు. రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ ట్యాంకుల నిర్మాణాలు, పైపులైన్లకు కేటాయించారు. కొత్త బస్టాండ్, నిజాంసాగర్ చౌరస్తా, ఇందిరా చౌక్ జంక్షన్లకు నిధులు కేటాయించినా

2

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

## ఎస్పీ సింధు శర్మ




బిక్కనూర్, జూలై 23, సూర్య మేజర్ న్యూస్

మండల పరిధిలో జాతీయ రహదారి విస్తరించి ఉన్నందున ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు పెరిగిపోయాయని, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ఎస్పీ సింధు శర్మ చెప్పారు. మంగళవారం ఆమె స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మొదటగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సర్కిల్ పరిధిలోని కేసుల వివరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో కేసుల రికార్డులను పరిశీలించి పెండింగ్లో కేసులను పెట్టవద్దని, కేసుల పరిష్కారానికి పోలీసులు తీసుకుంటున్న చర్యలు సంతృపికరంగా ఉన్నాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్, ఎస్సైలు సాయికుమార్, సంపత్, రామ్ చందర్ నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు మధ్య

# ప్రోటోకాల్ రగడ.....

( మొదటి పేజీ తరువాయి )

ఆశించిన మేర పనులు మొదలైన దాఖలాలు లేవు. అయితే ఆ నిధులు ప్రభుత్వం నుంచి విడుదలయ్యాయా.. ఒకవేళ విడుదలైతే ఆ పనులు ఎక్కడివరకు వచ్చాయనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం 8 నెలల కాలంలో నియోజకవర్గంలో ఇద్దరు ఉద్దండులు నాయకులుగా ఉన్నారు. అయినా నిధుల కోసం ప్రయత్నాలు చేయడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఎమ్మెల్యే వర్సెస్ ప్రభుత్వ సలహాదారు.**

కామారెడ్డి నియోజకవర్గంలో ఇద్దరు సీఎం అభ్యర్థుల పై బీజేపీ నుంచి కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇక్కడ ప్రాతినిధ్యం వహించిన మాజీ మంత్రి షబ్బీర్ అలీ నిజామాబాద్ నుంచి పోటీ చేసి ఓటమిపాలైనా ప్రభుత్వం ఆయనకు కేబినెట్ హోదా కల్పిస్తూ ప్రభుత్వ సలహాదారుగా అవకాశం కల్పించింది. ప్రస్తుతం ఇద్దరు నాయకులు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఉంది. గత కొద్ది రోజులుగా ఇద్దరి మధ్య ప్రోటోకాల్ రగడ కొనసాగుతుంది. ప్రోటోకాల్ విషయంలో ఇద్దరు బెట్టు వీడటం లేదు. ఎవరికి వారే సమీక్షలు నిర్వహిస్తూ అధికారులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. కేబినెట్ హోదాలో ఉన్న షబ్బీర్ అలీ, స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న రమణారెడ్డికి ఏం చెప్పాలో తెలియక అధికారులు ఇద్దరి మధ్య నలిగిపోతున్నారు.

**నిధుల పై ఎవరి దారి వారిదే.**

నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధుల సమీకరణ కోసం ఎవరి దారి వారిదే నియోజకవర్గంలో అన్నట్టుగా రాజకీయాలు కొనసాగుతున్నాయి. కామారెడ్డి పట్టణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా తాగునీటి సమస్య నెలకొంది. ఈ సమస్య ఈ మధ్య పుట్టుకొచ్చింది. కాకపోయినా పరిష్కార మార్గాలు చూపాల్సిన బాధ్యత నాయకులు, అధికారుల పై ఉంది. కామారెడ్డి పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం నిధులు తీసుకువస్తే నిధులను రోడ్లకు మళ్లించారని గతంలో ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి ఆరోపించారు. గడిచిన ఎంపీ ఎన్నికల ప్రచారానికి కామారెడ్డి పర్యటనకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధుల మంజూరు కోసం వినతిపత్రం అందజేసినట్టు ఎన్నికల అనంతరం ఓ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పేర్కొన్నారు. ఇలా ఎవరి దారిలో వారు నిధుల కోసం ప్రయత్నిస్తున్నట్టుగా తెలుస్తోంది.

**అభివృద్ధి పనులు ఎక్కడ..**

గడిచిన 8 నెలల కాలంలో ఇప్పటికి ఒక్క పనికి కూడా నియోజకవర్గంలో శంకుస్థాపన కానీ భూమిపూజ కానీ చేసిన దాఖలాలు లేవని ప్రజలు పెదవి విరుస్తున్నారు. పెండింగులో ఉన్న పనులను పూర్తి చేయించి మంత్రుల ద్వారా ప్రారంభోత్సవాలు చేయిస్తే నియోజకవర్గానికి నిధులు వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. పక్కనున్న ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పలు పనులకు ఎమ్మెల్యే ప్రత్యేక నిధులు తెచ్చుకుంటున్నారని ఉదాహరణగా చూపిస్తున్నారు. కామారెడ్డి నియోజకవర్గానికి కూడా ప్రత్యేక నిధులు తీసుకువచ్చి రాజకీయాలతో సంబంధం లేకుండా అభివృద్ధి చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదలకు కేటాయించేలా చూడాలని, జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను త్వరగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులతో కేటాయించినట్లుగా కొత్త బస్టాండ్, నిజాంసాగర్ చౌరస్తా, ఇందిరా చౌక్ జంక్షన్ పనులు పూర్తి చేయాలని, ఇండోర్ గేమ్స్ కోసం స్టేడియం ఆధునీకరణ పనులు చేపట్టి క్రీడాకారులను ప్రోత్సహించాలని, ముఖ్యంగా కామారెడ్డి పట్టణంలో తాగునీటి సమస్య తీర్చడం కోసం శాశ్వత పరిష్కారం చూపాలని, వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలని కోరుతున్నారు.

# శిశువు మృత దేహంతో ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా.





**బోధన్, జూలై 23, సూర్య మేజర్ న్యూస్**

బోధన్ ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్ ల కొరతను నిరసిస్తూ మృతి చెందిన శిశువుతో సన్నిహితులు నిజామాబాద్ జిల్లా బోధన్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే., బోధన్ పట్టణంలోని అచన్ పల్లి గ్రామానికి చెందిన యువతి ప్రసవం కోసం జిల్లాకేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది. ఆసుపత్రిలో చేర్పించుకున్న సిబ్బంది కొన్ని గంటల అనంతరం వైద్యులు లేరని, నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని ఆసుపత్రి కి తరలించాలని సూచన చేశారు. అప్పటికే యువతికి పురిటి నొప్పులు ఎక్కువగా ఉన్నాయని వెంటనే జిల్లా కేంద్రం లోని ఆసుపత్రి కి తరలించాలని, లేని పక్షం లో తల్లి ప్రాణానికే ముప్పు వాటిల్లే అవకాశం ఉందని సిబ్బంది యువతి బంధువులపై వత్తిడి తీసుకువచ్చారు. జిల్లా కేంద్రం వెళ్లే సమయంలో ప్రమాదం కలుగుతుందనే భయంతో యువతి బందువులు బోధన్ లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రైవేటు ఆసుపత్రిలో ఆపరేషన్ చేసి మృతి చెందిన శిశువును తీశారు. శిశువు మృతి చెందడంతో ఒక్క సారిగా యువతి బందువులలో ఆగ్రహం వ్యక్తం అయింది. శిశువు మృత దేహాన్ని తీసుకుని ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. శిశువు మృతికి బాధ్యులు ఎవరని ఆర్డీఓ రాజేశ్వర్ ను నిలదీశారు. ఆర్డీఓ కార్యాలయానికి పోలీసులు చేరుకుని బాధితులకు నచ్చచెప్పడం తో ఆందోళన విరమించారు.

## ఘనంగా మాజీ డిసిసిబి చైర్మన్

**పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు..**

**రుద్రూర్, జూలై 23, సూర్య మేజర్ న్యూస్**



రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం పోచారం భాస్కర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, ఉపాధ్యక్షులు నడిపింటి నాగేష్, నారోజీ గంగారాం, పత్తి రాము, పత్తి లక్ష్మణ్, మాశెట్టి శ్రీనివాస్, రమేష్, చిక్కడపల్లి రవి, నాగేందర్, సుదర్శన్ గౌడ్, పార్టీ కార్యకర్తలు, పీబీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ సమస్యలు ఉంటే....

## ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తా

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా**

**ఎల్లారెడ్డి, జూలై 23, సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెండు లక్షల రుణమాఫీ సందర్భంగా ఎల్లారెడ్డి మండలంలోని రైతులకు రుణమాఫీ విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, వారి సమస్యలను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా రైతులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలోని పలువురు రైతులతో కలిసి రుణమాఫీకి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. రుణమాఫీ విషయంలో బ్యాంకు అధికారులు రైతులకు సహకరిస్తున్నారని అన్నారు. రుణమాఫీ ప్రక్రియకు సంబంధించి రైతులందరూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు కృతజ్ఞతలు తెలిపి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబ సభ్యులకు

## పోలీస్ కానిస్టేబుల్ ల చేయూత

బిక్కనూర్, జూలై 23, సూర్య మేజర్ న్యూస్



మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన మెట్టు ప్రవీణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, నిరుపేద కుటుంబం కావడంతో గ్రామానికి చెందిన ముగ్గురు కానిస్టేబుల్ లు వంగ ఎల్లారెడ్డి, శ్రావణ్ రెడ్డి, రంజిత్ గౌడ్ లు మంగళవారం నాలుగు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి తమవంతుగా ఆర్థిక సహాయం అందజేసిన కానిస్టేబుల్ లను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జాన్కంపేట్ లో బిజెపి కార్యవర్గ సమావేశం.

ఎడపల్లి, జూలై 23, సూర్య మేజర్ న్యూస్



ఎడపల్లి మండలము జాన్కంపేట్ గ్రామంలో మంగళవారం బోధన్ నియోజకవర్గ బిజెపి నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ., రాబోయే స్థానిక ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల దృష్ట్యా, ప్రతి ఒక కార్యకర్త భుజాలపై వేసుకొని ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని అయన తెలిపారు. ఇప్పటి నుండి క్షేత్ర స్థాయి నుండి పట్టు బిగించాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి కేపీ రెడ్డి యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, ప్రధాన కార్యదర్శి చిక్కెలా సృజన్ , గెంటే శ్రీనివాస్ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చిలక ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు చైతన్య, మాజీ ఎంపీటీసీ మంద సంజీవ్, బీజేవైఎం కో కన్వీనర్ సూర కిరణ్, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## "పేరును వ్యాపారంగా మార్చి" నిరుద్యోగాన్ని జయించి.

## "సక్సెస్ స్టోరీ"





ఆర్మూర్ ప్రతినిధి, జులై 23, సూర్య మేజర్ న్యూస్.

ఉన్నతమైన చదువులు చదివినప్పటికీ వ్యాపారంపై ఉన్న మక్కువతో నిరుద్యోగాన్ని జయించిన గుండు జనార్ధన్ సక్సెసైన వైనం.. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి 63 వ నెంబర్ జాతీయ రహదారి పక్కనే "జనార్ధన్" ఇడ్లీ సెంటర్ పేరుతో వ్యాపారాన్ని ప్రారంభించాడు. తనదైన శైలిలో రుచిని జోడిస్తూ ఇడ్లీ, పూరి, దోస, బజ్జి, వడ తదితర టిఫిన్స్ అందిస్తున్నాడు. ఆన్లైన్ ద్వారా ఆర్డర్ అందుకని సరఫరా చేస్తున్నారు. రుచికరమైన టిఫిన్స్ పట్ల ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు. సుమారు 2 నుండి 5 కిలో మీటర్ల దూరం వరకు ఆన్లైన్ సర్వీస్ అందిస్తున్నాడు. ఇటీవల నిజామాబాద్ జిల్లా కేంద్రం నుండి టిఫిన్ ప్రియులు ఆర్మూర్ కు వచ్చి రుచికరమైన టిఫిన్ తిని సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా నిజామాబాద్ వైపు నుండి ఆదిలాబాద్, జగిత్యాల, కరీంనగర్, తదితర జిల్లాలకు వెళ్లేవారు జనార్ధన్ ఇడ్లీ సెంటర్ లో ఆగి టిఫిన్ చేసి వెళ్లడం చెప్పుకోదగ్గ విషయం. పూరి, వడ, ఇడ్లీ మాస్టర్లు ఉన్నప్పటికీ తన వంతు సహాయం అందిస్తున్నాడు. టిఫిన్ సెంటర్ కు వచ్చి పోయే వారిని పలకరిస్తూ, రుచి ఎలా ఉందని తెలుసుకుంటూ ఉంటాడు. టిఫిన్ చేసి వదిలేసిన ప్లేట్లను వర్కర్లు ఉన్నప్పటికీ వాటిని తీసివేయడం అయన హుందాతనానికి నిదర్శనంగా చెప్పుకుంటారు. అలాగే స్వయంగా దోస, బజ్జి, వడ, ఇడ్లీ ప్లేటులో వేసి కావాల్సిన వారికి అందిస్తాడు. సుమారు 20 సంవత్సరాలుగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు.

### పట్టుదలే ముందుకు నడిపించింది...



గుండు జనార్ధన్, ఇడ్లీ సెంటర్ యజమాని.

నమ్మినవారు మోసం చేయడంతో వ్యాపారంపై పట్టుదల పెరిగింది. దీంతో అనేక శ్రమలు ఎదురైనప్పటికీ ముందుకు నడిచాను. వ్యాపారంలోని మేలుకువలను నేర్చుకున్నాను. రుచికరమైన టిఫిన్స్ తయారు చేయడం అలవాటు చేసుకున్నాను. వ్యాపారంలో స్నేహితుల సహకారం ఎంతో ఉంది. వారు వెన్నంటే ఉండి ప్రోత్సహించడం వల్ల మరింత ముందుకు వెళ్తున్నాను. రుచికరంగా తయారు చేసి ఇవ్వడం ఎంతో తృప్తినిస్తుంది.

## కామారెడ్డి ఆర్ టీ సి బస్టాండ్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్...



కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జులై 23

కామారెడ్డి పట్టణంలోని ఆర్ టీసీ కొత్త బస్టాండ్ ను మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గెలిచిన అనంతరం మహాలక్ష్మి ఉచిత బస్ పథకం రావడం చాలా సంతోషకరం అని అన్నారు. కామారెడ్డి బస్టాండ్ లో బస్సులో మహిళలతో మాట్లాడి, మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. డిపో మేనేజర్ తో మాట్లాడి కామారెడ్డిలో ఉన్న బస్సులు ప్రస్తుతం ఎన్ని ఉన్నాయి. సరైన సమయంలో బస్సులు అందించండి అని, అలాగే కాలేజ్ విద్యార్థులకు ఇబ్బంది కాకుండా చూడాలని, అరుణాచలం కి బస్సు కేటాయించాలని వారు తెలియజేశారు. బస్టాండ్లో మరుగుదొడ్లు మరియు మంచి నీళ్ల సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయాలని డిపో మేనేజర్ ఇందిరా కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, వార్డ్ కౌన్సిలర్ పాత శివ కృష్ణమూర్తి, చాట్ల వంశీ, సలీం, పంపరి శీను, అనూష ప్రసన్న, సుగుణ,పాల్గొన్నారు.

# పథకం ప్రకారమే గొర్రెల కాపరి హత్య

## పోలీస్ అదుపులో అనుమానితులు





**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 23**

దొంగతనం గుట్టు బయట పడుతుందని, పథకం ప్రకారమే గొర్రెల కాపరిని హత్య చేసిన సంఘటన సదాశివనగర్ మండలంలో వెలుగు చూసింది. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి జీర్ల చిన్న మల్లయ్య (52) అనే వ్యక్తిని ఈనెల 19న మల్లన్న గుట్ట శివారులో పథకం ప్రకారం మట్టుపెట్టిన విషయం విధితమే, గ్రామస్తులు పోలీసుల కథనం ప్రకారం. వివరాలు ఇలా ఉన్నాయి అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు తాము చేసిన గొర్రెల దొంగతనం ఎక్కడ బయట పడుతుందోనని భావించి పథకం ప్రకారం జీర్ల చిన్న మల్లయ్యను హత్య చేశారని సమాచారం అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తితో కలిసి గొర్రెలను మేపేందుకు అడవికి జీర్ల మల్లయ్య వెళ్లాడు. తిరిగి రాత్రికి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు సదాశివ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి సదాశివనగర్ పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా సిసి కెమెరాలలో లభించిన ఆధారాల మేరకు విచారణ చేపట్టి పోలీసులకు గొర్రెల కాపరి జీర్ల చిన్న మల్లయ్య హత్య వెలుగులోకి వచ్చింది. సోమవారం హత్య విషయం బయటపడటంతో హత్య చేసిన దుండగులను అర్ధరాత్రి అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ చేపట్టగా జీర్ల చిన్న మల్లయ్యను కట్టెలతో బాది హత్య చేసి మల్లన్న గుట్ట ప్రాంతంలో ఉపాధి హామీ పథకం కింద తీసిన గుంతలో మల్లయ్య శవాన్ని పూడ్చిపెట్టినట్లు పోలీసులకు నిందితులు వెల్లడించారు. మరో వ్యక్తి మల్లయ్యతో కలిసి వెళ్లిన వ్యక్తి ప్రమేయం ఉందా లేదా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. గొర్రెల దొంగతనానికి అలవాటుపడ్డ జోగు వీరయ్య సుమన్లతో పాటు కందూరి సాయిలు కలిసి బ్రతక పథకం ప్రకారం మల్లయ్యను హత్య చేశారని పోలీసులు భావిస్తున్నారు. మంగళవారం సంఘటన స్థలానికి వెళ్లిన సదాశివనగర్ సిఐ సంతోష్ కుమార్, సదాశివనగర్ ఎస్సై రాజు, తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బందితో కలిసి తహసిల్దార్ గంగాసాగర్ లు కలసి పాతిపెట్టిన శవాన్ని బయటకు తీసి పంచనామా నిర్వహించారు. అదే స్థలంలో ప్రభుత్వ వైద్యుడుని పిలిచి పోస్టుమార్టం నిర్వహించారు. తాము చేసిన దొంగతనం గుట్టు బయటపడకుండా ఉండేందుకు హత్య చేసి ఆపై శవాన్ని పాతిపెట్టారు. తమకు ఏమీ తెలియనట్లుగా గ్రామంలోనే ఉన్నారు. ఈనెల 19న మల్లయ్యను హత్య చేసి పాతిపెట్టారు. నిందితులను త్వరలోనే రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.



# మండల పరిషత్ అధికారిగా రాజ్ కిరణ్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**బిక్కనూర్, జూలై 23, సూర్య మేజర్ న్యూస్**

మండల పరిషత్ అధికారిగా రాజ్ కిరణ్ రెడ్డి మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ దోమకొండ మండలానికి బదిలీ కాగా, ఆయన స్థానంలో గాంధారి ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న రాజ్ కిరణ్ రెడ్డి బదిలీపై మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారుల సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా బదిలీపై దోమకొండ వెళ్తున్న ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ నూతన ఎంపీడీవోకు పదవి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో జంగంపల్లి పంచాయతీ కార్యదర్శి గుడిసె బాబు ఉన్నారు.

# నాటిన మొక్కల సంరక్షించే బాధ్యత మనదే.

## ఎసిపి బస్వా రెడ్డి.

**ఆర్మూర్ ప్రతినిధి, జూలై 23, సూర్య మేజర్ న్యూస్**



నాటిన ప్రతి మొక్కను రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆర్మూర్ ఏసిపి బస్వ రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఏసిపి బాస్వా రెడ్డి మాట్లాడారు. నేటి రోజుల్లో విద్యార్థినిలకు ఆత్మరక్షణ చాలా అవసరమని అన్నారు. ఆకతాయిల నుండి ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే 100 డయల్ చేయాలని సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను పెంచడం ఎంతో అవసరం అన్నారు. విద్యార్థినిలు తమ ఇంటి పరిసరాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. అంటూ రోగాల బారిన పడకుండా పరిసరాల శుభ్రత పాటించాలని చెప్పారు. ఆర్మూర్ రూరల్ సిఐ శ్రీధర్, ట్రాఫిక్ సిఐ రమేష్, మున్సిపల్ కమిషనర్ రాజు, వైస్ చైర్మన్ షేక్ మున్ను, కౌన్సిలర్లు హాజరై మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ జిల్లా అధ్యక్షుడు హనీఫ్, ఉపాధ్యక్షులు తమ్మి వినోద్, సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జితేందర్, యూత్ ప్రెసిడెంట్ నిశాంత్ కుమార్, కళాశాల వనమహోత్సవ ఇన్చార్జ్ లు దేవరాం ,వెంకటేష్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ఫర్నిచర్ వితరణ చేసిన పట్టణ సిఐ చంద్రశేఖర్






**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 23**

కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తన పిల్లల పుట్టిన రోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యుల మరియు సిబ్బందితో కలిసి మంగళవారం కామారెడ్డి పట్టణంలోని గొల్లవాడ ప్రాథమిక పాఠశాలకు సందర్శించారు. ఈ సందర్భంగా., శిథిలావస్థలో ఉన్న తరగతి గదులకు రంగులు, విద్యార్థులకు అవసరమైన ఫ్లెక్సీలు, పిల్లలు నేలపై కూర్చోకుండా వారికి కావాల్సిన కుర్చీలను, విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి నరేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ., తను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఈ స్థాయికి వచ్చారని, అందరు కూడా చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. మండల విద్యాధికారి ఎల్లయ్య మాట్లాడుతూ., ఇదేవిధంగా దాతలు ముందుకు వచ్చి పాఠశాలలకు కావలసిన సామాగ్రిని కొంతవరకైనా సహాయం చేస్తే బాగుంటుందని, ఇక్కడ జరిగిన కార్యక్రమం చాలా గొప్పదని, ఒక పోలీస్ ఉన్నతాధికారి విద్యార్థులకు కావాల్సిన సామాగ్రిని ఇవ్వడం చాలా అభినందించాల్సిన విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు ఇతర పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై దాబా యజమానులు

## పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసుకోవాలి

బిక్కనూర్, జూలై 23 సూర్య మేజర్ న్యూస్



మండల పరిధిలోని 44వ జాతీయ రహదారిపై ఉన్న దాబా యజమానులు పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేసుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో దాబా యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు దాబా యజమానులు అన్ని చర్యలు తీసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, డాబాలలో మద్యం సిట్టింగ్లను ఏర్పాటు చేయవద్దని, దాబాల ముందు కలర్ కలర్ లైట్లు పెట్టవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయికుమార్, దాబా యజమానులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ ఉత్సవాల సందర్భంగా ఉరడమ్మ

## ఆలయం వద్ద పిచ్చి మొక్కలను తొలగించిన మున్సిపల్ సిబ్బంది.

ఎల్లారెడ్డి, జూలై 23, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో వచ్చే ఆదివారం ముత్యాల పోచమ్మ బోనాల ఉత్సవాలు ప్రారంభం కానున్న దృష్ట్యా స్థానిక గ్రామ దేవత ఐన ఉరడమ్మ తల్లి ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలను గడ్డిని తొలగించడానికి మున్సిపాలిటీ కమిషనర్ శ్రీహరి రాజు మంగళవారం సిబ్బందిని పురమాయించారు. దాంతో మున్సిపాలిటీ సిబ్బంది సంగని సాయిలు, కార్మికులతో గ్రామ దేవతలైన ముత్యాల పోచమ్మ , ఊరడమ్మ, పోత లింగమయ్య, కట్టమైసమ్మ, నల్ల పోచమ్మ,ఆలయాల వద్ద, శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు ఆదివారం జరిగే ముత్యాల పోచమ్మకు మహిళలు బోనాలను కొన్ని సంవత్సరాలుగా పెద్ద ఎత్తున తీస్తున్నారు అందుకోసం అమ్మవారి ఆలయాలు శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు.



## పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారిని.

బీర్కూర్, జూలై 23, సూర్య మేజర్ న్యూస్



బీర్కూరు మండలంలో బీర్కూరు మరియు బైరాపూర్ క్లస్టర్ లోని సంబాపూర్ గ్రామాలను మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో మండల వ్యవసాయ అధికారితో స్థానిక రైతులతో కలిసి ప్రస్తుతం సాగు చేస్తున్న వరి పంటలలో ఏమైనా చీడపీడల ఉధృతి ఉందా లేదా అని పరిశీలించడం జరిగింది. అలాగే సాగు చేసిన వివరాలను నమోదు ప్రక్రియ ఎలా చేస్తున్నారో అని అధికారులని అడిగి తెలుసుకున్నారు. అధికారిని వెంట వ్యవసాయ అధికారులు కమల, శ్రావణ్ కుమార్, కావ్య శ్రీ మరియు రైతులు ఆరిగే పోశెట్టి, నల్లడ్లకృష్ణ, గంగుల పటేల్, శ్రీనివాసరావు మొదలగువారు ఉన్నారు.

## గాంధారిలో జిల్లా కలెక్టర్ మార్క్ పర్యటన





గాంధారి, జూలై 23 సూర్య మేజర్ న్యూస్

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తన మార్క్ పర్యటన చేపట్టారు. మంగళవారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ముందుగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయానికి తనిఖీ చేపట్టారు. ఐకేపీ భావనంలో స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ పనులను పరిశీలించారు. అదే విధంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసే క్యాంటిన్ ను పరిశీలించారు. బస్టాండ్ ఆవరణలో శానిటేషన్ ను చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. శానిటేషన్ పనులను ఎప్పటికప్పుడు చేయించి పరిశుభ్రంగా ఉంచాలని ఆర్టీసీ డిఎం, పంచాయతీ కార్యదర్శి కి ఆదేశించారు. గాంధారి రోడ్డుకు మధ్యలో మొక్కలు నాటాలని సూచించారు. గాంధారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రి చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని సిబ్బందికి సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. వంటశాల గది అపరిశుభ్రంగా ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వంట గదిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని అన్నారు. ఇలాంటి ఘటన మళ్ళీ జరుగకుండా చూడాలని సెక్షన్ సిబ్బందికి ఆదేశించారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. అక్కడ పాఠశాల విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు.



## వనమహోత్సవంలో పాల్గొన్న కలెక్టర్



75 వ వనమహోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గాంధారిలో పాల్గొన్నారు." ఏక్ నామ్ మా కే నామ్ " అనే కేంద్ర ప్రభుత్వ నినాదంతో స్థానిక మార్కండేయ ఆలయంలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ తమ తమ ఇండ్లలో, ఇంటి ఆవరణలో, చుట్టూ పక్కల ప్రదేశాలలో, ఆయా కాలనీలలో మొక్కలు నాటాలని కోరారు.

## వంతెన మరమత్తు పనులను తక్షణమే చేపట్టాలి



గాంధారి మండలంలోని చిన్న గుజ్జుల్, లొంకతండా మధ్యలో గల వంతెన ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు గురైయింది. ఇట్టి వంతెనను జిల్లా కలెక్టర్ గాంధారి పర్యటనలో పరిశీలించారు. వంతెనపై సగం భాగం పూర్తిగా కుంగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వెంటనే వంతెన మరమత్తు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వంతెన మరమత్తు పనుల కొరకు తన కలెక్టర్ నిధి నుండి యాభై వేల రూపాయలు మంజూరు చేశారు. వెంటనే పనులు చేపట్టి రాకపోకలు పునరుద్దరించాలని సూచించారు. గాంధారి మండలంలో పరిశుద్ధ పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అలాగే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఎక్కడా ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు.ఆయన వెంట ఆర్డిఓ ప్రభాకర్, ఎఫ్డిఓ సాగర్, స్థానిక ఎంపీడీఓ రాజేశ్వర్, తహసీల్దార్ సతీష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు.

బీర్కూర్, జూలై 23, సూర్య మేజర్ న్యూస్

బీర్కూరు మండల కేంద్రంలో మాజీ డిసిసిబి చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి జన్మదినం సందర్భంగా హనుమాన్ మందిరములో ప్రత్యేక పూజలు చేసి, కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిలకేశ్వరి రఘు విజయ ప్రకాష్, సానిపు గంగారం, రాచప్ప పటేల్, సందీప్ పటేల్, శశికాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

